TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి–చర్చ–121**

**"2014 సార్వత్రిక ఎన్నికల తీరుతెన్నులు–అభ్యర్థుల అనుభవాలు"**

హైదరాబాద్, 17.05.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"2014 సార్వత్రిక ఎన్నికల తీరుతెన్నులు–అభ్యర్థుల అనుభవాలు"** అనే అంశంపై 122వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో వక్తలుగా ఆమ్‌ఆద్‌మీ పార్టీ నుండి శ్రీమతి ఎమ్. ఛాయారతన్, శ్రీ ఆర్ వెంకట్ రెడ్డి, డా॥ శ్రీధర్ గోకా, శ్రీ ఒపి. రమణారెడ్డి, మహ్మద్ అఫ్జల్, షేక్ నసీమ్ బేగం తదితరులు పాల్గొన్నారు. శ్రీ రావ్ చెలికాని గారు అధ్యక్షత వహించారు.

భారతదేశంలొ ప్రతి ఐదు సం॥లకొకసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ విధానం జరుగుతోంది కానీ అందులో నాణ్యత లేకుండా పోతోంది. నాయకులు పౌరుణ్ని లేదా ఓటరును ఒక వస్తువుగా చూస్తూ కొనడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మద్యం, డబ్బు లాంటి అనేక ప్రలోభాలు పెడుతున్నారు. ఐతే పౌర సమాజం దాని స్పృహ కొంత పెరుగుతోంది. కానీ ఒక కొత్త అనుభవాలు మాత్రం 2014 సార్వత్రిక ఎన్నికలలో వచ్చాయి. అభ్యర్థి ఓట్లు అడిగే నాయకునిగా నిలబడే బదులుగా ప్రజలే మీరు నాయకులుగా ఉండాలని నిర్ణయించి అధికారాన్ని ఇచ్చే పరిస్థితి రావాలని కోరుకుంటున్నవారు చాలా మంది ఉన్నారు.

రాజకీయ నాయకులు, జైలు నుండి బయటకు వచ్చిన వాళ్ళు ఒక స్వాతంత్ర్య సమరయోధుడిగా ఇక్కడ ప్రవర్తించడం వీటిని చూసి వీళ్ళు ఈ దేశాన్ని ఎలా పరిపాలిస్తారు అనేది మానవీయ విలువలు ఉన్నవారికి వచ్చే సందేశం. ఈ నాయకులు మొత్తంగా ప్రభుత్వ భూములను గుండుగుత్తగా అమ్మేసిన వారు. వీళ్ళు దేశానికి అపాయకరమైన వారు. అవినీతికి వ్యతిరేకంగా నిలబడాలి. ఈ సమాజంలొ అవినీతి వ్యతిరేక ప్రభుత్వం ఏర్పడాలని కోరుకున్నవాళ్ళం. ఆమ్‌ఆద్మి పార్టీ నుంచి నిలబడ్డాం. ప్రజలకు చాలా సమస్యలు ఉన్నాయి. కానీ వాటిని చిన్న సమస్యలుగా చూపడం జరుగుతోంది. కానీ విద్య, వైద్యం, నివాసం మొ॥ సమస్యలు నెరవేర్చలేకపోతున్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు. ఈ పార్టీల వెనుక ఉన్న కార్పొరేటు సంస్థలు, మీడియా కావాలనే త్రొక్కి పట్టింది. ముఖ్యంగా మీడియా మొత్తం ఎన్నికల క్రమంలో పట్టించుకోకుండా దూరం పెట్టడం, కావాలని నెగెటివ్‌గా వ్రాయడం చేశారు. ఎన్నికల క్రమంలో మమ్మల్ని పట్టించుకోని పత్రికలు ఈరోజు ఆమ్‌ఆద్‌మీ పార్టీ పత్తా లేదు అనే రాతలు వ్రాయడం జరిగింది. ఇది శోచనీయం. ఎన్నికలలో ఒక వ్యాపారం జరిగింది తప్ప మరొకటి లేదు. మొత్తం వ్యవస్థల్లో డబ్బు ఏరులై పారింది. మనం చూశాం ఎంత డబ్బు, మద్యం పట్టుబడిందో అందరికీ తెలుసు. దీన్నిబట్టి మనం ఈ వ్యవస్థను అర్థం చేసుకోవాలి. ప్రతీదీ డబ్బుతో ముడిపెట్టడం జరుగుతూనే ఉంది.అభ్యర్థుల దగ్గరికి కొన్ని గ్రూప్‌లుగా వచ్చి మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి. మీరెంత డబ్బు ఇస్తారు అని అడగడం జరిగింది. చివరకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కూడా అభ్యర్థులకు ఫోన్ చేసి డబ్బులు అడుగుతున్నారు. ఇలాంటి వ్యవస్థను తయారు చేశారు. ఇది ఇలా ఉంటే నీతి, నిజాయతీ ఉన్న వ్యక్తులు నాయకులుగా ఎదగలేరు. ప్రభుత్వాలు ఏర్పరచలేవు. ప్రజలకు ఎన్నికలప్పుడు వచ్చే డబ్బు, మద్యం తప్ప అసలేమీ ప్రయోజనం ఉండదు అనే దశలో ఉన్నారు. ప్రజలు ఈ వ్యవస్థను మార్చాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్.వేదకుమార్, శ్రీధర్ ధర్మాసనం, డిపి రెడ్డి, రమేష్, పిట్టల శ్రీశైలం, కొమ్మిడి నర్సింహారెడ్డి, మల్లిక్ నవీన్ చారి, రమణాచారి మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**టిఆర్‌సి**